---

గాలిపటం గాలిపటం ॥2॥ రంగురంగుల గాలిపటం ఇది రయ్యిన పోయే గాలిపటం గాలిపటం గాలిపటం

చుక్కల పర్వతమెక్కేను చూపులకందక తిరిగేను ఇది చూపులకందక తిరిగేను

రెక్కలొక్కటే తక్కువగాని రివ్వున ఎగిరే పిట్టేను గాలిపటం గాలిపటం

పడగ విప్పుకొని నాగుపాము వలె తోకాడిస్తూ లేస్తదిరా ॥2॥

పందెం వేస్తే పైకి పంపితే పట్టేవాడే లేడురా దీని కొట్టే వాడే లేడురా గాలిపటం గాలిపటం

గాలిదేవుడికి కోపమొచ్చినా చిట్టిబాబు చేయి పట్టు తప్పినా ॥2॥

అంతు దొరకదు పొంతు దొరకదు పత్తా చిక్కక చిత్తై పోతది గాలిపటం గాలిపటం

పదవుల కోసం పార్టీ మార్చే పెద్దల్లాగా వాల్తది అటు వాల్తది ఇటు వాల్తది

గాలి వాలు ఎదురయ్యిందంటే ఢబీలుమంటూ కూల్తది

అదిగదిగో నా గాలిపటం ఇదిగిదిగో నా గాలిపటం

అదిగదిగో నా గాలిపటం మిణుకు మిణుకుమని మెరిసింది

ఇదిగిదిగో నా గాలిపటం విమానమ్ములా వెళ్తోంది

నేనో నువ్వో గెల్చిందాకా నిలపని పోటీకేపెద్దాం నేనో నేనో ఒడిందాకా కలబడి పల్టీ కొట్టిద్దాం

ఏయ్ బస్తీమే సవాల్ ఏయ్ గుస్తీకే తయార్

ఆటల్లోన పాటల్లోన పోటీ పడితే కాదండోయ్ ॥2॥

చదువుల్లోన పైచెయిగా మీ సత్తా ఏదో చూపండోయ్

తెలుగు తల్లికి ముద్దుబిడ్డలై దేశగౌరవం నిలపండోంయ్ మన దేశగౌరవం నిలపండోంయ్

మన తెలుగు పతాకం ఎత్తండోంయ్ ॥ గాలిపటం ॥



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org